## అతికారి దినేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### జనసేన పార్టీలోకి 200 మంది చేరిక



రాజంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట సిటీ కళ్యాణ మండపంలో రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం మైనార్టీ నేతలకు రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు అతి కారి దినేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు దాదాపు 800 మందికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలతో రాజంపేట నియోజకవర్గం స్థాయిలో జనసేన పార్టీలోకి దాదాపు 200 మంది జనసేన పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ యువనాయకులు అతికారి దినేష్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ నేతలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి ఒకరికి అల్లా అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో కులాలకు మతాలకు అతీతంగా నియోజకవర్గ స్థాయిలో దాదాపు 200 మంది జనసేన పార్టీలో చేరడం శుభ పరిమాణమని రాబోయే రోజుల్లో మరెన్నో చేరికలు ఉంటాయని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం, అంకితభావంతో పనిచేయాలని రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దినేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు అరహంకాన్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, నయుబ్ కమల్, తాతంశెట్టి నాగేంద్ర, పార్లమెంట్ నాయకులు ముక్రం చాంద్, కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకరశ్రీనివాసులు, అధికార ప్రతినిధులు కీర్తన, రెడ్డి రాణి, మైనార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు అతికారి దినేష్‌కు శాలువతో పూలమాలతో జనసేన యువత సత్కరించారు.

## చెరుకు పంట దగ్ధం



మైదుకూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

మైదుకూరు మండల పరిధిలోని ఆది రెడ్డి పల్లెలొ సోమవారం శెట్టి లక్ష్మీనారాయణ అనే రైతుకు చెందిన చెరకు పంట కాలిపోయింది. రైతు రెండు ఎకరాలలో సాగుచేసిన చెరుకు పంట నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ప్రమాధానికి కారణాలు తెలియరాలేదు. బాధిత రైతుకు రెండు లక్షల నష్టం వాటిల్లింది.

## ప్రజల దాహార్థి తీర్చేందుకే రూ.3లకే చల్లటి మజ్జిగ

### కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10

ప్రభాతవార్త :

ప్రజల దాహార్తి తీర్చేందుకే పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయం కూడలిలో కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రూపాయలకే చల్లటి మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివచంద్రారెడ్డి మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం కావడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు తక్కువ ధరకే అందుబాటులో ఉంచామన్నారు. ఈ వేసవి నుంచి ఉపశమనం పొందాలంటే తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, జొన్నలగడ్డ చంద్ర ప్రకాష్ రావు, పలువురు వైసీపీ నాయకులు యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## చౌక బియ్యం పంపిణీపై చర్యలు తీసుకోండి

### 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ప్రతినెల చౌక బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని చౌక బియ్యం వాహనదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన స్థానిక తాసిల్దార్ నజీర్ అహమ్మద్ కు చౌకబియ్యం వానదారులపై ఫిర్యాదు చేస్తూ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చౌక బియ్యం వాహనదారులకు చాలాసార్లు విజ్ఞప్తి చేసిన బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వేయించడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే వారిపై చర్యలు తీసుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా బియ్యం పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెంచిన విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలి: తెలుగుదేశం నాయకులు

ఒంటిమిట్ట, ఏప్రిల్10, ప్రభాతవార్త:

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఒంటిమిట్ట మండల పారీ తెలుగుదేశం నాయకులు తెలిపారు. సోమవారం మండలంలోని నరవకాట్‌పల్లి సమీపంలోవున్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాజంపేట ఇన్‌చార్జి చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు మండల టిటిపి నాయకులు నిరసన తెలిపారు.ఈసందర్భంగా మండల టిడిపి ఆధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదికంగా ఆరుసార్లు విద్యుత చార్జీలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు. సైకో పోవాలి బాబురావాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో విపరీతంగా విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై ఆదిక బారాన్ని ప్రభుత్వం మోపిందన్నారు.అందుకే జగన్ ప్రభుత్వం పోయిటిడిపి ప్రభుత్వంరావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపి ప్రభుత్వం రావడం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమాన్నరు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రామదాసు, ఉన్నం కిరణ్‌కుమార్, ఈశ్వరయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, కృష్ణయ్య,బివిరమణ, వెంకటరమణ, ఆదినారాయణ, మౌలాలి, చింతగింజల సుబ్రమణ్యం, రామంజనేయరెడ్డి, ఆంజినేయులు, షఫీవుల్లా, వెంకటసుబ్బయ్య, వెంకటసుబ్బారెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## శివోహం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

శివోహం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి జన్మదినం సందర్భంగా వివాహం కమిటీ అధ్యక్షుడు శెట్టి పల్లె రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శివోహం కమిటీ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం దాదాపు 500 మంది ప్రజలకు తమ కమిటీ సభ్యుల, దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు మీనాపురంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మీనాపురం గ్రామంలో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబు రెడ్డి, రామమోహన్ నాయుడు, సుబ్బరాయుడు, రవీంద్ర, చిన్న వెంకటసుబ్బయ్య ,మాబాష ,నూరుల్లా , పుల్లారెడ్డి, బండి చంద్రశేఖర రెడ్డి, కిట్టయ్య ,రవి, విజయ్ ,పవన్, మేరువ మూర్తి, మజీద్, గౌస్, పట్నం మాబాష ,షాకీర్ , నరసింహ, ఇర్ఫాన్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గర్భిణీలకు అన్నదానం



చాపాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా చాపాడు మైనారిటీ నాయకులు. అబ్దుల్ సలీం, అక్బర్ వల్లిఆధ్వర్యంలో బాలింతలకు గర్భవ తులకు పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందజేశారు. ముందుగా చాపాడు వైద్యులు డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్య సూచనలు, సలహాలు పాటించ చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి చాపాడు మాజీ మండల అధ్యక్షు లు వై వెంకట సుబ్బారెడ్డి. టీవోపల్లె రవిశంకర్ రెడ్డి. ఎన్నారై కువైట్ ప్రతినిధి తొట్టి అబ్దుల్ కరీం. పల్లవోలు మాజీ సర్పంచ్ రామ్మోహన్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీధరణీసీతారామస్వామి జయంతి ఉత్సవం



రాజుపాళెం, ఏప్రిల్10,

ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో సోమవారం శ్రీధరణీ సీతారామ స్వామి జయంతి ఉత్సవం వైభవంగా భక్తులు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి, హోమం జ్ఞానోధయబండకు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు, అష్టల క్ష్మీదేవికి, అన్నపూర్ణదేవికి పూజలు, వేదపం డితుల మంత్రోక్షరణలతో భక్తులభజ నలు, అన్నదానకార్యక్రమం నిర్వహిం చారు.నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ మండలం లోని లింగందిన్నె గ్రామంలో స్వామి వారి పీఠకం ఉన్నా శ్రీధరణీసీతారామస్వామి కొర్రపాడు గ్రామంలో పూర్వం జననం జరిగినది,స్వామి 4వ సంవత్సరంలో వారి పొలంలో గల చెట్ట క్రిందఉన్న పెద్దఅరుగు బండపైన పాముపడగనీడలో శ్రీదత్తాత్రేయస్వామి భీజాక్షరాలు లికించటం తల్లి గమనించటం అయినది అప్పటి నుండి ఆయనకు జ్ఞానోధయం జరిగి మహిమాత్ముడగా మారి పెద్దశిశ్యరిక బృం దంతో లింగందిన్నెలో పీఠకం ఎర్పరచుకొని అక్కడే జీవసమాధి కావటం అయినదని భక్తులు తెలిపారు. స్వామి వారికి ఇక్కడ జ్ఞానోధయం అయనందున పవిత్ర ప్రదేశంగా భావించి పూజలు నిర్వహించితే జీవితపరమాత్మసందేశం అభిస్తుందని, కొరిన కోరికలు నెరవేరు తాయనే నమ్మకంతో కడప,కర్నూలు,నంద్యాల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు జయంతి ఉత్సవంలో పాల్గొని వైభవంగా నిర్వహించారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జీ మోడల్ పరీక్ష

కడప లీగల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

బార్ అసోసియేషన్ కడప మరియు అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా జూనియర్ సివిల్ జడ్జీ మోడల్ పరీక్షను ఈనెల 15వ తేదీ కడప జిల్లా కోర్టు కాంప్లెక్సు బార్ అసోసియేషన్ హాలు నందు నిర్వహించనున్నామని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి, భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.సుబ్రమణ్యంలు తెలిపారు. కావునా న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పక హాజరు కావాలని కోరుతున్నామన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా తమ పేర్లను 9440210558 నంబరును సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే న్యాయవాదులు పరీక్షకు సంబంధించిన పెన్, ప్యాడ్ తదితర వస్తువులను వారే తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, జీవీ మారుతిరెడ్డి, ఏవీ శివరామ్, న్యాయవాదులు రాజగోపాల్‌రెడ్డి, ఐ.రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐసీఎస్‌లో విప్లవాత్మక మార్పులు : డాక్టర్ ధీరజ్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



కోత లేకుండా కార్డియాక్ సర్జరీ నిర్వహిస్తున్నామని, ఎంఐసీఎస్‌లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ప్రముఖ కార్డియో థొరాసిక్ వాస్కులర్ సర్జన్ డా.పి.ధీరజ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం అరుణాచల్ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె శస్త్ర చికిత్సలో అందరికీ కలిగే భయం ఛాతి మధ్య భాగంలో శస్త్ర చికిత్స చేయడం అనేది నూతన వైద్య విధానం వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. ఇందుకోసం రోబొటిక్ సహాయంతో, థొరా కోస్కోప్ కెమెరాలు ఉపయోగించి ఛాతిలోకి ఎడమ లేదా కుడి వైపున రెండు నుంచి మూడు అంగుళాలు చిన్న కోత ద్వారా శస్త్ర చికిత్స చేస్తున్నామని చెప్పారు. ఎంఐసీఎస్ వల్ల కణజాల గాయాన్ని తగ్గిస్తుంది. రక్తం నష్టం కాకుండా చేస్తుంది. రక్తమార్పిడి పెద్దగా అవసరం ఉండదని పేర్కొన్నారు. తక్కువ సమయంలో శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి వంటి ఇబ్బందులు ఉండ వని తెలిపారు. ఐసీయూలో ఎక్కువ కాలం ఉండనవసరం లేదని చెప్పారు. రెండు నుంచి నాలుగు రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చని పేర్కొన్నారు. చెన్నైలోని అపో లో ఆసుపత్రిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. విలే కరుల సమావేశంలో అపోలో ఆసుపత్రి సీనియర్ జనరల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, జనరల్ మేనేజర్ బాల భాస్కర్‌రావులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు రెడ్డి జన్మదినం



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి జన్మదినాన్ని ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ కాలనీ కి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముస్లిం నాయకుడు జాకీర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జె ఆర్ ఎంటర్ ప్రైజస్ లో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. రంజాన్ మాసం కావడంతో కాలనీ లోని సయ్యదిన మసీదు ఆవరణలో ఉపవాసం చేపట్టిన వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాఫర్, ఓబయ్య, కొండయ్య, కసిరెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10,

ప్రభాతవార్త:

పెంచి విద్యుత్తు చార్జీలు, వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు ఏర్పాటును నిరసిస్తూ కడప విద్యుత్తు భవన్ ఎదుట తెదేపా నేతలు ఆందోళన చేపట్టారు. కడప టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు నేతృత్వంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నాయి. కరోనా విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సందర్భంలో ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు పెంచి మోయలేని భారాలు మోపుతోందని ఇది సరైన పద్ధతి కాదని తక్షణం ప్రభుత్వం పెంచిన ఛార్జీలను ఉపసంహరించుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని అమీర్‌బాబు, టీడీపీ నేతలు హెచ్చరించారు.

## అక్రమాస్తులు కాపాడుకోవడానికే నల్లారి బీజేపీలోకి



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

అక్రమాస్తులను కాపాడుకోవడానికే నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లాడని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద కాంగ్రెస్ పార్టీ పెద్దలపై నల్లారి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకరి నాయకత్వం విమర్శించేందుకు నువ్వు నిజమైన నాయకుడివా అనే విషయం తెలుసుకోవాలని హితవు పలికారు. ఇష్టానుసారం కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఆంధ్ర రాష్ట్రంలో తిరగలేని పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఏసు పునరుత్తానమే ఈస్టర్ : పాస్టర్ ఆనంద్‌రాజ్



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

ఏసు ప్రభువు పునరుత్తానమే ఈస్టర్ పండగ అని బేయర్షా ప్రార్థనా మందిరం పాస్టర్ ఆనంద్ రాజ్ తెలిపారు. ఈస్టర్ పండగ సందర్భంగా కడప నగరంలోని బేయర్షా ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు వారు జీవించి ఉన్నప్పుడు ఆనాటి వ్యతిరేఖులకు ఒక సవాల్ విసిరారు. నా దేహం అని దేవాలయం పడగొట్టి మూడో రోజు తిరిగి లేపుతాను అని గుడ్ ఫ్రైడే రోజు జీసస్ చంపినవారు సమాధి చేశారు. కానీ ఆదివారం తెల్లవారుజామున లేచారని తెలిపారు. ఏసు నేటికీ సజీవుడు అని పాపుల రక్షణ కోసం ఆయన జన్మించారన్నారు.

## ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యం



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10,

ప్రభాతవార్త:

కడప నగరంలోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ ప్యాలెస్‌లో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జమీల్ మొబైల్స్ అధినేత షేక్ ముస్తాక్, షేక్ సమీల్, అఖిల్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ యువ నాయకులు పుత్త చైతన్యరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, కేఎస్ బర్కతుల్లా, టీడీపీ నాయకులు హరిప్రసాద్, సుబ్బారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రముఖులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో తరగతి వరకు ఒత్తిడి లేని చదువు ఉండాలి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 5వ తరగతి వరకు ఒత్తిడి లేని అభ్యసన ప్రక్రియ నిర్వమించాలని నేషనల్ కరికులం ఫ్రేం వర్క్ కమిటీని కోరుతున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌బాబు, కడప, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్, అలీఖాన్ చంగలరెడ్డి తెలిపారు. రాత పరీక్షల ద్వారా మూల్యాంకనం మూడో తరగతి వరకు రద్దు చేయాలని, పాఠ్యపుస్తకాల అంశాల విశ్లేషణ ద్వారా ప్రతిభను అంచనా వేయాలని కోరారు. ఐదో తరగతి వరకు పాఠ్యాంశాలపై విశ్లేషణ, సంబంధిత నమూనాల ప్రదర్శన ద్వారా మూల్యాంకన ఉండాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలన్నీ 1 నుంచి 5 వరకు ఉండాలని, ఉన్నత పాఠశాలల్లో విలీనం ఆపాలని తదనుగుణంగా ఉపాధ్యాయుల బోధన పద్ధతులు నిర్ణయించాలని కోరారు. హైస్కూలు స్థాయి తరగతుల నుంచి రాత పరీక్ష మూల్యాంకరణం ప్రవేశపెట్టాలని కోరారు.

## విద్యుత్తు ఛార్జీల పెంపుపై ధ్వజమెత్తిన టీడీపీ నేతలు



సిద్దవటం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై విద్యుత్తు ఛార్జీలు అధికంగా పెంచడంపై ఒక్క సారిగా కరెంటు సెగలు మిన్నంటాయి. రాజంపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి మరియు అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగలరాయుడు ఆదేశాల మేరకు మండల తెదేపా అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు ఛార్జీలు పెంపును నిరసిస్తూ సోమవారం మండలంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన మండల టీడీపీ శ్రేణులు ప్రజలను అన్ని రకాల ఛార్జీల పేరుతో సామాన్య ప్రజలను వేధిస్తున్న ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి దారపునేని దశరథనాయుడు, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, గంజి సుబ్బరాయుడు, మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్రసాద్, కాడే శ్రీనివాసులు నాయుడు, మైనార్టీ అధ్యక్షులు నాగూర్ వీరభద్రయ్య, పలువురు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీల పెంపు పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం

### తక్షణమే తగ్గించాలని టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి డిమాండ్



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10

ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే 7 సార్లు కరెంటు చార్జీలు పెంచి వేద మధ్య తరగతి ప్రజలపై భారం మోకారిణి తక్షణమే తగ్గించాలని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ప్రొద్దుటూరులో స్థానిక సినీ హబ్ నుండి సౌత్ స్టేషన్ వరకు టిడిపి సీన్లతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన తన ప్రజా సంకల్ప యాత్రలో కరెక్ట్ చార్జీలు పెంచమని నిత్యావసర ధరలు పెంచమని ఇచ్చిన హామీని తుంగలోతొక్కి ఇప్పటికే ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు కరోనా విపత్కర పరిస్థితులలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతుంటే కరెంటు చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనని ఎద్దేవా చేశారు. పెంచిన ప్రతిసారి స్లాబులు మార్చుతూ కరెంటు చార్జీలు పెంచుతూ వచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు అంతేకాకుండా నిత్యవసర ధరలు గ్యాస్ పెట్రోలు డీజిల్ లాంటి ధరలపై అధిక పన్నులు వేస్తూ ఇతర రాష్ట్రాల కంటే ధరలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు తక్షణమే కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు లేదంటే టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పొద్దుబుద్ధి మాజీ కౌన్సిలర్ ఖలీల్ బిసి నాయకులు బొర్రా రామాంజనేయులు రెడ్డి పల్లె దస్తగిరి సానా విజయభాస్కర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 11న మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు

రాయచోటి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ఈనెల 11న మహాత్మా జ్యోతిబా పూలే 197వ జన్మదిన జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో ఉదయం 10.00 గంటలకు ఈ వేడుకలను నిర్వహించబడునన్నారు. అన్నమయ్య జిల్లాలో గల ప్రజాప్రతినిధులు, బీసీ సంఘ నాయకులు, జిల్లా అధికారులు, అనధికారులు మరియు ప్రజలు అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్‌చార్జీల పెంపుకు నిరనగా తెలుగుదేశం కార్యకర్తల ధర్నా



పెద్దమండ్యం ఏప్రిల్ 10

ప్రభాతవార్త

నాలుగేళ్ళవైసీపి ప్రభుత్వంపాలనలో పలుమార్లు విదు ్యత్‌చార్జీలు పెంచి పేదల నడ్డివిరిచిందని తెలుగుదేశం మండలకన్వీనర్ జిట్టావెంకటరమణ అన్నారు. సోమ వారం మండలంలోని తెలుగుదాఏశం కార్యకర్తలు స్థానిక ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ నందు నిరసనవ్యక్తంచేశారు. నిత్యావసర సరుకుల అన్నిధరలు పెంచి వైసీపి ప్రజాధరణ కోల్పోయిందని పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరారు. నిత్యావసరాలైన ప్రతివస్తువు ధరలుపెరిగి సామాన్యుడు కొనలేనిస్థితిలో కొట్టుమిట్టాడు తున్నాడని ఎద్దేవా చేశారు. టిడిపి పాలనలో అన్నిరకాల వస్తువులు సామాన్యుడికి అవదుబాటులో వుండేవని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపినాయకులు పాల్గొన్నారు.

## గర్భవతులకు పాలు పండ్లు పంపిణీ : ఎంపిపి



పెద్దమండ్యం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని గర్భవతులకు సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ఎంపిపి పూర్ణచంద్రికార మేష్ ఆద్వర్యంలో పంపిణీ చేశారు. మాతా శిశు మరణాలను తగ్గించడం కోసం పిఎంఎస ఎంఏను ప్రధానమంత్రి మాతాశిశు సంరక్షణను ప్రతినెలా పిహెచ్‌సీనందు కొనసాగించడం జరుగుతుందని డాక్టర్ ఇమ్మాన్యుయల్ తెలిపారు. దీనిముఖ్య ఉద్దేశ్యం రక్తహీనతను తగ్గించి శిశువును, తల్లిని పరీక్షి ంచి వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాడవలసిన మదులను ప్రతినెలా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వీరికి అంగన్‌వాడి సెంటర్లలో పాలు పండ్లు, ఆకుకూ రలు అందించడం జరుగుతుందన్నారు. అనీమియాను తగ్గించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. వీరికి ప్రుత్వం పిహెచ్ సెంటర్ల నుండి, ఉచితరవాణా సౌక ర్యం కల్పించడం జరుగుతుందన్నారు. దీనిని గర్భవతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో క్రిష్ణయ్య, సర్పంచ్ బాషా, కంటి విశ్వ నాథ, ఎంపిటీసి లుజయరాం, రుక్మాంగధరెడ్డి, చంద్రా, కోఆప్షన్ ఖాదర్‌వల్లి ఎంపిడివో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసు నేటికీ సజీవుడు : రెవరెండ్ సీహెచ్ దేవదాస్



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

ఈస్టర్ పండగ వేడుకలలో భాగంగా రెవరెండ్ సీహెచ్ దేవదాస్ మాట్లాడుతూ ఏసు ప్రభువు నేటికీ సజీవుడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు వ్యతిరేకులకు సవాల్ విసిరారు. ఇందులో భాగంగా పడగొట్టండి, 3వ రోజు తిరిగి లేపుతానని గుడ ఫ్రైడే రోజున జీసస్‌ని చంపినారు. సమాది చేశారు. కానీ ఆదివారం తెల్లవారు జామున జీసస్ సజీవుగా మహిమ శరీరంతో లేచారు. అది ఈస్టర్ పండగ. ప్రపంచంలో ఒకే ఒక్క సమాదిగా ఇప్పటికీ కొన్ని కోట్ల మంది ఆ సమాధిని ప్రపంచ వ్యాప్తంగా చూసేందుకు వస్తున్నారని ఏసు నేటికీ సజీవుడని ఆయన తెలిపారు.

## విద్యుత్తు ఛార్జీలు తగ్గించకపోతే ఆందోళన ఉధృతం: రెడ్డప్పరెడ్డి



తంబళ్లపల్లె, ఏప్రిల్ 10,

ప్రభాతవార్త:

ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద టీడీపీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ ఈ చేత కాని ప్రభుత్వం ఇప్పటికే ఏడు సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి పేదల నడ్డి విరిచి నేడు మళ్లీ విద్యుత్తు ఛార్జీలు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్తు ఛార్జీల వల్ల రూ.57వేల కోట్లు ప్రజలపై భారం పడనుందని దీనికి తోడు విద్యుత్తు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనిట్‌పై 45 పైసలు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్తుపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, చలపతి నాయుడు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, తాతిరెడ్డి, కాలా నారాయణ, గోపిదిన్నె, సుధాకర్, రామచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, గంగుల్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, వీరాంజనేయులు, శంకర్, తేజమూర్తి నాయుడు, శంకర్‌రెడ్డి, బేరి శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 10,

ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ 4వ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులు ఈనెల 3, 4 తేదీల్లో తిరుపతి అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీలో నిర్వహించిన 5వ ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సైన్సెస్ మేనేజ్‌మెంట్ (ఐసీఈటీఎస్ఎం-2కే23)లో డా.ఎం.వి.సుబ్బారెడ్డి మార్గదర్శకంలో డిటెక్షన్ ఆఫ్ హార్మ్‌ఫుల్ కెమికల్స్ అండ్ డిసీజెస్ ఇన్ విజిటబుల్స్ మరియు ఫ్రూట్స్ అనే టాపిక్‌పై సీఎస్ఈ-ఐటీ స్రీం నందు జరిగిన పేపర్ ప్రజంటేషన్‌లో జ్యోతి, హరిణి, యశస్వి, అఫ్జల్ రజాలు ద్వితీయ బహుమతి సాధించినట్లు సీఎస్ఈ హెచ్‌ఓడీ రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి, వైస్‌ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, హెచ్ఓడీ రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు వారిని అభినందించారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ డీఈవో వరలక్ష్మి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మండలంలో మూడు కేంద్రాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాయచోటి డిప్యూటీ డీఈవో వరలక్ష్మి, ఏపీ మోడల్ స్కూల్ జడ్పీ బాలుర బాలికల పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి మాస్ కాపీకి దారి తీయకుండా పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలని చీఫ్ డిపార్ట్‌మెంట్‌ను కోరారు. అనంతరం ఎమ్మార్సీలో రికార్డు పరిశీలించారు.

### పాసుపోర్టు పోయినది

ముద్దల ఈశ్వరయ్య s/o యం. సత్యమయ్య, డి.నెం. 29/149, నానాపల్లి, ఉక్కాయపల్లి, పాతకడప, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా, ఎ.పి. పాసుపోర్టు నెం. ఆర్ 8532690 మాచుపల్లి బస్టాండ్ వద్ద పాసుపోర్టు పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలుపుగలరు. 7569738249.

## పెన్షన్ కోసం రెండున్నరేళ్ళుగా అలుపెరగని పోరాటం

### స్పందనాలో ఆర్డీఓకు మాజీ ప్రిన్సిపాల్ విన్నపం

మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



పెన్షన్ కోసం రెండున్నరేళ్ళుగా బిటి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అలుపెరగని పోరాటం చేస్తున్నాడు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళికి మాజీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు పెన్షన్‌పై విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి కారణంగా పెన్షన్ నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ పదవీవిరమణ పొం ది రెండున్నరేళ్ళు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు పెన్షన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెన్షన్ కోసం మునుపటి జిల్లా కేంద్రం చిత్తూ రు, ప్రస్తుత జిల్లా కేంద్ర రాయచోటి ప్రాంతానికి వెళ్ళి సంబంధిత అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోతోందన్నారు. 36ఏళ్ళ పాటు బిటి కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందానన్నారు. అనంతరం మిట్స్ విజయభాస్కర్‌చౌదరి కరస్పాండెంట్‌గా పనిచేసిన హయాంలో ప్రిన్సిపాల్‌గా పని చేయడం జరిగిందన్నారు. కొంతమంది తనపై తప్పుడు ఫిర్యాదులు చేశారని, టైపింగ్‌లో జరిగిన తప్పులు కారణంగా పెన్షన్ మంజూరు కాకుండా చేశారన్నారు. ఉన్నతాధికారులతో విచారణ జరిపి ఇప్పటికైనా తన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షన్ రాకపోవడం వల్ల కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

## అధిక చార్జీలతో ప్రజలను లూటీ చేస్తున్న ప్రభుత్వం

### రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి

మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



అధిక చార్జీలతో ప్రజలను వైకాపా ప్రభుత్వం లూటీ చేస్తోందని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థి గంటానరహరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులపై భారం రూ.17వేల కోట్లు, పవర్‌లూమ్స్ కార్పోరేషన్ ద్వారా రూ.36వేలు కోట్లు, హిందుజా సంస్థకు చెల్లించడానికి రూ.12,34 వేలుతో కలసి రూ.57.188వేల కోట్లు నష్టానికి గురిచేసిందన్నారు. గత ప్రభుత్వ టిడిపి పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు 19,089 మెగా ఓట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిలో చేర్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయలే దన్నారు. విద్యుత్ కోతలతో చేనేత కార్మికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టి రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో కూడా భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

## అవినీతి అక్రమాలపై 14నుంచి ప్రచారబేరీ

### సిపిఐ, సిపిఎం నాయకులు పిలుపు

మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని రాజకీయ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, పిఎల్ నరసింహులు తెలిపారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడు తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న దోపిడి దుర్మార్గాలను, ప్రజాస్వామ్యాన్ని అపహారం చేయడం, ప్రజలు ఆస్థులు, సహజవనరులను కార్పోరేట్లకు కట్టబెట్టడంపై ప్రజలకు వివరించేందుకే ప్రచారభేరి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పాదయాత్రలు, జీపుయాత్రలు, సభ లు నిర్వహించడంతో పాటు ప్రజలు నేరూ కలుసుకొని చెప్పడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలోనూ ఆదానికి కోట్లు, రోడ్లు, రైల్వే, మైనింగ్ అప్పగించేందుకు ముఖ్యమంత్రి తాపత్రయం పడుతున్నారన్నారు. రాష్ట్రానికి బిజెపి తీవ్ర అన్యా యం చేసిందన్నారు. బిజెపి మతోన్మాదంపై వైసిపి, టిడిపి, జనసేన నాయకులు నోరెత్తడం లేదన్నారు.కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## ప్రయాణీకుల సౌకర్యార్థం కోసమే బస్సు సర్వీసులు

### ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



ప్రయాణీకుల సౌకర్యార్థం కోసమే ఆర్టీసి బస్సు సర్వీసులు విరివిగా నడపనున్నట్లు మదనపల్లె వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమ్మన్నామలై శివక్షేత్రం గిరిప్రదర్శన సందర్భంగా గత 4న అరుణాచలంకు రెండు అల్ట్రా డీలక్స్ బస్సులు నడుపుతు న్నామన్నారు. రానూ, పోనూ రూ.805లు మాత్రమే వసూలు చేస్తున్నామన్నా రు. ప్రయాణీకులకు బస్సులు కావాలంటే బస్సులు పంపించడం జరుగుతుంద న్నారు. మదనపల్లె నుంచి హైదరబాద్, సికింద్రాబాద్ మార్గాల్లో కూడా స్టార్‌లై నర్, నాన్‌ఏసి, స్లీపర్ బస్సులు ప్రతిరోజూ రాత్రి 9గంటలకు సర్వీసులు నడుపు తున్నామన్నారు. మదనపల్లె ప్రజలకు తక్కువ ఖర్చులతో స్లీపర్ బస్సులో ప్రయా ణించే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదే విదంగా ప్రతిసోమవారం తం బళ్లపల్లె మల్లయ్యకొండకు ఒక్కబస్సు సర్వీసును నడుపుతున్నామన్నారు. ఉద యం 5.30గంటలకు మదనపల్లె నుండి మల్లయ్యకొండకు బస్సు బయలుదేరు తుందన్నారు. ప్రయాణీకులు ఈ బస్సు సర్వీసులను ఉపయోగించుకొని ఏపిఎస్ ఆర్టీసిని ఆదరించాలన్నారు.

## అప్పులబాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



అప్పులబాధతో మనస్థాపం చెందిన ఓ చేనేత కార్మికుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకొం ది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయితీ బలకవారిపల్లెకు చెందిన బీఎన్ ఆనందరెడ్డి(35) చేనేత కార్మికుడు. ఇతని భార్య సుబాషిణి, ఇద్దరు కుమారులున్నారు. ఈ నేపత్యంలో కొంతకాలం కిందట మదనపల్లెకు వచ్చి స్థానిక అయోధ్యనగర్‌లో నివాసం ఉంటు, మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కొద్దిరోజులుగా ఇంటిలో ఆర్థికి ఇబ్బందులు మొదలయ్యాయి. మగ్గం పనులు జరగకపోవడంతో కుటుంబ పోషణకు ఆప్పులు చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. చేసిన అప్పులు సకాలంలో తీర్చకపోవడంతో రుణదాతలు నుంచి ఒత్తిళ్ళు వేదింపులు ఎక్కువయ్యాయి. దీంతో జీవితం మీద విరక్తి చెందిన ఆనందరెడ్డి ఆదివారం రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ప్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. సమాచారం అందుకొన్న పోలీసులు అయోధ్యనగర్‌కు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరాతీశారు. అయితే తన భర్త అప్పులబాదతో ఆత్మహత్య చేసుకొన్నట్లు సుబాషిణి పోలీసులకు చెప్పింది. రూ.4లక్షల వరకు అప్పులు ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో బాధిత కుటుంబలో విషాదం అలుముకొంది. అనందరెడ్డి మృతితో అతని భార్యపిల్లలు అనాధలయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ మురళీక్రిష్ణ చెప్పారు.

## ఇన్‌చార్జ్ ఎస్‌ఐగా సుధాకర్

నిమ్మనపల్లె, ఏప్రిల్ 10 ప్రబాతవార్త :

నిమ్మనపల్లె మండలానికి ఇన్‌చార్జ ఎస్‌ఐగా మదనపల్లె తాలూకాలో పనిచేసే ఎస్‌ఐ సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసే ఎస్‌ఐ పాతిమాభీ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళింది.దీంతో సుధాకర్‌ను ఇన్‌చార్జ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టారు.

## కలికిరిలో టిడిపి నాయకులు నిరసన

కలికిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచినందుకు నిరసనగా సోమవారం కలికిరి సబ్‌స్టేషన్ ఎదుట మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి నాయకులు నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే తెలుగు దేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టిడిపి కురబసంఘం కన్వీనర్ బి.జనార్థన్‌గౌడు, మండల టిడిపి సీనియర్ నాయకుల సహదేవరెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, వేంపల్లి అబ్దుల్‌ఖాదర్, మాజీ జడ్పిటిసి మాలతి, పీలేరు నియోజకవర్గ టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అగస్థీశ్వర్, మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, మర్రికుంటపల్లె సర్పంచ్ ఏ.రెడ్డిరామ్, నాయకులు రాంబాబు, మహిళా నాయకురాలు రోజారాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుప్రతిలో కోవిడ్ మాక్‌డ్రిల్

### డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

కలికిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



కలికిరి ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు జిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు. గత వారం రోజులుగా దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఏపివివిపి ప్రభుత్వ ఆసుపత్రిల్లో కోవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ కేసులు నమోదు అయితే ఎలా స్పందించాలి, ముందస్తు ప్రణాళికలు ఎలా చేసుకోవాలన్న సూచనలు, సలహాలు నర్సులకు, ల్యాబ్ టెక్నిషియన్లు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. కలికిరి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పుష్పకుమారి, డాక్టర్ లోకవర్ధన్‌లు కలసి కోవిడద్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. కోవిడ్‌కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుంపుగా ఉన్నచోట ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలి, సామాజిక దూరం పాటించాలి, శానిటైజర్‌లను తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి, సిహెచ్‌సి వైద్యులు సిమ్రాన్, మహేజూబిన్‌తాజ్, హెడ్‌నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఉచిత కరెంటు ఇవ్వగా..తనయుడు మీటర్లు బిగించడం దారుణం

నిమ్మనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :




రాష్ట్రంలో ఒకప్పుడు ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వగా అతని తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు విద్యుత్ మీటర్లు బిగించడం రైతులకు నడ్డివిరిచినట్లు అయినట్లు టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్ అన్నారు. రాష్ట్ర టిడిపి పార్టీ అదేశాల మేరకు సోమవారం స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట టిడిపి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, మాజీ జడ్పిటిసి వసంత మునిరత్నం, మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, పారిజాత మల్లికార్జున నాయకులు రమణ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

వేంపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధ్యమని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచనేని వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలోని 3వ వార్డు సంఘం వీధి, 7వ వార్డు చాకలివీధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్‌ఆర్‌సీపీ పాలన తీరు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, సచివాలయ కన్వీనర్లు ఆదినారాయణ, నసీమ్‌బాషా, గృహసారధులు అంజి, ఎడాల ప్రసాద్, తిరుమలశెట్టి రవి, నారాయణ, లోకేష్, మునికుమార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

**– ఇడుపులపాయలో జగనన్నే మా భవిష్యత్తు :**

వేంపల్లె మండల పరిధిలోని ఇడుపులపాయలో మారుతినగర్, మల్లేలమ్మ తల్లి నగర్ ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన ప్రస్తుత వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ పాలన తీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు భాస్కర్‌రాజు, సచివాలయ కన్వీనర్లు పోతిరెడ్డి సుహాసిని, శ్రావణ్‌కుమార్, గోపి, రామాంజి, చంద్ర, శ్రీను, వరాలు, తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగిన సేవా కార్యక్రమం

### – హాజరైన భాజపా శ్రేణులు

చిన్నమండెం, ఏప్రిల్ 10ప్రభాతవార్త:



భాజపా 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు అసెంబ్లీ కన్వీనర్ అరమాటి శివగంగిరెడ్డి పేర్కొన్నారు. అందులోభాగంగా అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం కొత్తపల్లి ఎస్సీ కాలనీలో అరమాటి శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నమండెం మండలం భాజపా అధ్యక్షులు జయశంకర్‌తో కలిసి అన్నదానం కార్యక్రమాన్ని అరమాటి శివగంగారెడ్డి ప్రారంభించి వారితో కలిసి భుజించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఎస్సీ కాలనీలో ఒక పూట అన్నదానం కార్యక్రమం నిర్వహించి వారి జీవన స్థితిగతులు గురించి చరి ్చంచడం జరిగింది.కార్యక్ర మంలో రాయచోటి భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, అయ్యప్ప స్వామి, సేవా సమితి సభ్యులు సుబ్బయ్య స్వామి,

## పెంచిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెనుభారం

గాలివీడు, ఏప్రిల్ 10ప్రభాతవార్త:



గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ ఛార్జీలను క్రమంతప్పకుండా వైసిపి ప్రభుత్వం పెంచుతున్నదని తద్వారా ప్రజలకు పెనుభారంగా మారాయని మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఆదేశానుసారంగా మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపుమేరకు స్థానిక కరిమిరెడ్డిగారిపల్లె సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా కోతలు ఉన్నాయని తద్వారా పంటలు సాగుచేసిన రైతులు తీవ్రంఆ నష్టపోతున్నారని తెలిపారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సత్యారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రచారభేరి విజయవంతం చేయండి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ

పీలేరు, ఏప్రిల్ 10ప్రభాతవార్తః




అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు పీలేరు నియోజకవర్గంలో బాజాపా వైఫల్యాలపై జరిగే సీపీఐ ప్రచార భేరిలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని సీపై జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ కోరారు. సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సాంబశివ మాట్లాడుతూ దేశ ప్రధాని అదికారంలోకి రాగానే సంవ్స తరానికి రెండు కోట్లు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి నేటికి అమలు చేయడం లేదని ప్రజల సమస్యలు విస్మరించి, ప్రజా రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని దేశ సంపదను ఆదాని, అంబానిలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని దేశ వ్యాప్తంగా బాజాపా వైఫల్యాలను ప్రజలకు వివరించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతామన్నారు. పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు అనధికారికంగా లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అలాంటి లేఅవుట్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. పీలేరు నియోజకవర్గంలోని మట్టి, ఇసుక, మాఫియా గుట్టలను సైతం తోడేస్తున్నారని ప్రభుత్వ భూములను కాపాడాల్సి న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ మైనింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోని ప్రభుత్వ స్థలాలను గుట్టలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేఉ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, పుల్లయ్య,నాగరాజు శ్రీనివాసులునాయక్ చంద్ర పాల్గొన్నారు.

## డాక్టర్‌పై దాడి చేసిన సద్దాంను వెంటనే అరెస్టుచేయాలి

పీలేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః



వాల్మీకిపురం మండలంలో 8వ తేదీ సద్దాంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయ్యింది. ఇంతవరకు పోలీసులు విచారణ జరపలేదు ఈవిషయంపై డీఎస్పీ వెంటనే విచారణ జరిపి ఎంఎస్‌పీ నాయకులు సుధాకర్‌బాబు, ముల్లంగి చంద్రయ్యలు డిమాండు చేశారు. వెంటనే అరెస్టు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీయస్, ఎమ్‌ఎస్‌పీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు శేషాద్రి, తిమ్మయ్య, ప్రేమ్‌కుమార్, ప్రాద్, రామాంజులు చల్లా శ్రీరాములు పాల్గొన్నారు.

## పలు రకాల పేర్లతో విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం

కేవి.పల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః



రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు, వ్యవసాయ మోటార్లకు బిగించడాన్ని వ్యతిరేకంగా సోమవారం గర్నిమిట్ట సబ్‌స్టేషన్ వద్ద టీడీపీ నాయకులు దర్నా చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు గీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంతో రైతులు వ్యవసాయాన్ని మానుకోవాలని రాబోవు రోజుల్లో రైతులు కూడా ధర్నాలు చేయవలసిన పరిస్థితి రాకుండా ఉండాలంటే వ్యవసాయా బావులకు మీటర్లు బిగించడం మానుకోవాలన్నారు. అనంతరం ఏడీఈకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రవిచంద్రారెడ్డి, కష్ణప్ప, రెడ్డెప్పనాయుడు, యర్రంరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ధనుంజయ శ్రీనివాసులు, రామచంద్ర, వీరరాఘవులునాయుడు, ద్వారకనాధనాయుడు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలు అభివద్ధి

కేవి.పల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః



రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలు అభివద్ధి చెందుతున్నాయని గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జగనన్నే మానమ్మకం కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించారు. సొరకాయలపేట, గ్యారంపల్లె పంచాయతీలలో జరుగుతున్న కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తిరిగి వైఎస్ జగన్‌ను సీఎంగా చూడాలంటే వైకాపా నాయకులు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కిశోర్, యల్లారెడ్డి, వెంకటరమణారెడ్డి, సంజీవరెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం

### ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ శ్రేణులు

పీలేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా పిలుపునిచ్చింది. తెదేపా ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సూచనల పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయిలో విద్యుత్ చార్జీలపై తెదేపా శ్రేణులు నిరసనగళం విప్పారు. తారీఫ్, కుదింపు, స్లాబ్ మార్పు, ఫిక్సెడ్ చార్జీలు, అదనపు డిపాజిట్, విద్యుత్ కొనుగోళ్ల రూపంలో రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్‌చార్జీలు పెంచి అదనపుభారం ప్రజలపై వేశారన్నారు. పట్టణంలోని తిరుపతిరోడ్డు మార్గంలో వివేకానందసర్కిల్ నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ చేస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇకనైనా పెంచిన చార్జీలు తగ్గించి కోతలు మానుకోవాలని లేదంటే టీడీపీ ఆద్వర్యంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని విద్యుత్ అధికారులకు వినతిప్రతం అందజేశారు. ఈకార్య క్రమంలో కోటపల్లె బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పురం రామమూర్తి, మల్లెల రెడ్డిబాషా, సురేష్‌కుమార్‌రెడ్డి , రెడ్డెప్పరెడ్డి, శ్రీనాధరె డ్డి, రాజా, లక్ష్మీకర, సురేంద్ర, సుభాష్, అప్పస్వామి, రహంతుల్లా, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం

కలకడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః



మండలంలోని బాటవారిపల్లె కూచుంవారిపల్లె గ్రామాలలో ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ జగనన్నే మాభవిష్యత్తు జగనన్నే మానమ్మకం అనే ప్రోగ్రాం ద్వారా గడప గడపకు వెళ్లి ప్రజలను విచారించి ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నది లేనిది అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. అందులోభాగంగా గ్రామాలలో ప్రజలు స్పందిస్తూ ప్రభుత్వం ప్రజలకు పథకాల ద్వారా ఎంతో అభివద్ధి చేసు ్తన్నదని అంటున్నార న్నారు. జగనన్నే మాభవిష్యత్తు జగన్ అన్న మాకు నమ్మకం అనే పోస్టర్లును జగనన్న పక్కా గహాలకు వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్, రెడ్డెప్ప, శ్రీనాథ్ మండల కన్వీనర్ నాగరాజు, సునీత, సచివాలయ, గ్రామవలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## 74 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

దువ్వూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



స్థానిక పీహెచ్‌సీ కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమం కింద సోమవారం 74 మంది గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డా.సమీరా తెలిపారు. వీరిలో ఒకరికి రక్తం తక్కువగా ఉన్నందున జిల్లా ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా గర్భవతులు వైద్యపరీక్షలు చేసుకోవాలని ధనుర్వాతం రాకుండా టీకాలు వేయించుకోవాలని పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్‌బాబు, విదిసిత, రోహిని, సూపర్‌వైజర్ మేరీ సువర్ణ, విజయకుమారి, శివరామయ్య, మురళీ పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

దువ్వూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



పదో తరగతి పరీక్షలు జరిగే మూడు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మైదుకూరు రూరల్ సీఐ నరేంద్రరెడ్డి అన్నారు. సోమవారం పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూలు, కస్తూర్బా, దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద ఎస్సై రాఘవేంద్రరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని ఇక్కడ గుంపులుగా ఉంటే వారిని అరెస్టు చేస్తామని హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులకు తెలిపారు.

## హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీక రంజాన్

వేంపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా రంజాన్ మాసం తోడ్పాటునందిస్తోందని ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె పట్టణంలోని ముట్టా వీధి, తొట్టివీధి, పాతపేట, ఖతీఫ్‌వీధి, పాతహాలు, తదితర ప్రాంతాల్లో ఉపవాసం ఉన్న ముస్లింలకు ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇఫ్తార్ భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ఐక్యతకు నిదర్శనమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలో కఠోర దీక్షతో ఉపవాసాలు పాటిస్తూ దైవభీతి కలిగి ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఉపవాస దీక్ష విరమించే వారికి ఇఫ్తార్‌రోజున ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, నాయకులు ఆదినారాయణ, నాగేంద్ర, అంజి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లె విద్యుత్ లైన్‌మెన్‌గా గోపాల్

నిమ్మనపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నిమ్మనపల్లెకు విద్యుత్ లైన్‌మెన్‌గా గోపాల్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు

రామాపురం, ఏప్రిల్ 10ప్రభాతవార్త:



మండలంలోని చిట్లూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం, మా భవిష్యత్తు నువ్వే జగన్ అనే నినాదంతో గ్రామ సర్పంచ్ భూమారపు రామాంజులు, ఉప సర్పంచ్ ఊరగాయల మురళీమోహన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని పథకాలు వివరించారు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి పాలనలో జరిగే సంక్షేమ పథకాలు మనమందరం తీసుకోవాలంటే మళ్ళీ మనం జగనన్నకే మద్దతు ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరిని అడిగి వారికి ఇష్టమైతే జగనన్నకి మద్దతు తెలపడానికి మిస్ ్డకాల్ ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హరినాధరెడ్డి, అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు శివశంకర్, వైసిపి సీనియర్ నాయకులు ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, చిన్న నరసింహులు, రామచంద్రారెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, రసూల్ ఖాన్, సుబ్బయ్య, ప్రకాష్‌రెడి ్డ, వంశీరెడ్డి, మహేష్‌రెడ్డి, రామాంజులురెడ్డి, కృష్ణ, రవిప్రసాద్, నవీన్, ఈశ ్వరయ్య

## జిల్లా గ్రీవెన్‌సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఉచిత అన్నదానం

రాయచోటి టౌన్, ఏప్రిల్ 10ప్రభాతవార్త:

రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల కు వచ్చే గ్రీవెన్‌సెల్ అర్జీదారు లు, ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాం త్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం సోమ వారంతో 15వ వారానికి చేరు కుంది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సౌజన్యంతో సోమవారం జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు గ్రీవెన్‌సెల్ నిమిత్తం వచ్చిన అర్జీదారులకు అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. రుచికరమైన భోజనంతోపాటు అరటిపండును సైతం అంద జేశారు. వారంవారం దాతల సౌజన్యంతో గ్రీవెన్‌సెల్ రోజున జిల్లా వ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తూ అన్నదా తలు సుఖీభవ అని ఆశీర్వదిసు ్తన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, వాల్మీకి సంఘ జిల్లా అద్యక్షుడు గువ్వల బుజ్జిబాబు కొత్తిమీర ప్రసాద్, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామికి విశేష పూజలు

బద్వేలు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ నగర్ సమీపంలో వెలసినటువంటి శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం స్వటిక శివలింగానికి సూర్యోదయ పూర్వం 4 గంటలకు పంచామృత అభిషేకాలు, అర్చనలు, అలాగే ప్రతి సోమవారం విశేషంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు సత్యనారాయణ శర్మ మంత్రోచ్చరణల మధ్య శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదానికి సహకరించిన దాతలు కాశీ విశ్వేశ్వర సేవా ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ పోకల రమణారెడ్డి, వీరి ధర్మపత్ని అనసూయలకు ఆలయ ఛైర్మెన్ మురళి, కృష్ణమ్మ, శ్రీ కాశీ విశ్వేశ్వర సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు వంకెల పెద్ద పోలిరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, మాచుపల్లె కృష్ణారెడ్డి, చిన్నపురెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం విజయవంతం

**మండల వైద్యాధికారిని డాక్టర సృజన**

**నందలూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



నందలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం అయిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన తెలిపారు. కార్యక్రమంలో మండలవ్యాప్తంగా ఉన్న 62 మంది గర్భిణులకు రక్తపరీక్షలు, ఆరోగ్య పరీక్షలు, పోషక ఆహారం, ఔషధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహ ణ, గుర్తించిన 20 మంది హైరిస్క్ కేసులకు రిఫరల్ సదుపాయాలు కల్పించినట్లు డాక్టర్ సృజన తెలిపారు. ప్రతినెలా 9,10 తేదీల్లో జరిగే కార్యక్రమం గర్భిణులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హిమశంకరి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న చేయూత.. దివ్యాంగులకు భరోసా

**పులివెందుల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**



అవయవాలు లేని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్రశిక్ష అభియాన్, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో 18ఏళ్లలోపు వయసు గల దివ్యాంగులైన విద్యార్థులందరికీ అవసరమైన మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌ఛైర్లు, సీపీఛైర్లు, రొటేటర్లు, బదిరులకు శ్రవణ యంత్రాలు, అంధులకు బ్రెయిలీ పరికరాలు, మానసిక వికలాంగులకు ఎమ్మార్‌కిట్లు, అవసరమైన వారందరికీ అడిగిన వెంటనే సమకూర్చుతోందని, గతంలో ట్రై సైకిళ్లతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులైన యువతకు, జగనన్న వజ్ర సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 1750కిపైగా, త్రీవీలర్ స్కూటీలను వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ఉచితంగా అందించారని, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో, పులివెందుల ముఖ్యమంత్రి నియోజకవర్గానికి ప్రత్యేకంగా వంద త్రీవీలర్ స్కూటీలు మంజూరు చేస్తున్నామని, గతంలో స్క్రీనింగ్ పరికరాల ద్వారా గుర్తించిన అర్హులైన వికలాంగులకు అలింకో సంస్థ ద్వారా కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహకారంతో ఉపకరణాలు అందజేస్తామని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని భవిత కేంద్రంలో సమగ్రశిక్ష, సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో నడవలేని దివ్యాంగు లైన చిన్నారులకు ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లు, తదితర వాటిని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్‌రెడ్డి, తదితరులతో కలిసి వైఎస్ మనోహర్‌రెడ్డి పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా రూ.2లక్షలకు పైగా విలువ చేసే ఉపకరణాలను వారు పంపిణీ చేశారు.

## జగనన్నే మా భవిష్యత్తు హాస్యాస్పదం

**వేంపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

జగన్ పార్టీ స్టిక్కర్‌పార్టీగా తయారైందని, జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న అని స్టిక్కర్లు అతికించడం హాస్యాస్పదమని మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు రగిలిపోతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో లేక మహిళలు మాడి పోతున్నాన్నారు. రోడ్డు ప్రయాణికులు తిట్టుకుంటున్నారని, మందు బాబులు మండిపోతున్నారని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. ఈ నేపథ్యంలో జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్న నువ్వే మా నమ్మకం అంటూ స్టిక్కర్లు అతికించడం హాస్యాస్పదమని తెలిపారు. జగన్ మా దరిద్రం..జగనే మా శని అని స్టిక్కర్లు అతికిస్తే సమంజసం ఉంటుందన్నారు.

## నేడు జ్యోతిరావ్‌పూలే విగ్రహ ఆవిష్కరణ

**ప్రారంభానికి రానున్న మంత్రులు, ఎంఎల్‌సిలు: ఎమ్మెల్యే కొరముట్ల**

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంగళవారం రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గుమ్మలూరు జయరాం, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, వైసిపి జిల్లా అధ్యక్షులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు పాల్గొంటారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావుపూలే విగ్రహా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చక్కటి వాతావరణంలో బిసిల ఆరాధ్య దైవం జ్యోతిరావుపూలే విగ్రహాన్ని అనతికాలంలోనే ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, బిసి వర్గాల వైసిపి కార్యకర్తలు ఎమ్మెల్యే కొరముట్లను అభినందించారు. ముఖ్యంగా 10 రోజుల వ్యవధిలోనే ఫర్మిషన్ ద్వారా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రాజు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సుబ్బరామరాజు, సిహెచ్ రమేష్, బిసి నాయకులు ఈశ్వరయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, గోపి, బత్తల సుబ్రమణ్యం, యామలరాజా తదితరులు పాల్గొన్నారు.

## 15న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన 10వ తరగతి నుండి పిజి వరకు చదువుకొన్న నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. వందలాది కంపెనీలు నిరుద్యోగులకు ఉపయోగపడేవిధంగా ఈ కార్యక్రమాలను రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, గోపి, వైఎస్ కరిముల్లా పాల్గొన్నారు.

## ప్రతి ముస్లిం యువత ఉమ్రా యాత్ర చేపట్టాలి

**– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్**

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా ఇటీవలె ఉమ్రా యాత్ర చేపట్టి సురక్షితంగా కడపకు విచ్చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం కడపలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పవిత్రమైన మక్కా నుంచి తెచ్చిన ప్రసాదాలను ఆయనకు అందజేశారు. అనంతరం హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ జిల్లా అధ్యక్షులు రషీద్‌ఖాన్‌ను ఖాదర్‌బాషా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి ముస్లిం యువత ఉమ్రా యాత్ర చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం యువ నాయుడు రాయల్ కరీముల్లా, ఎస్ఎండీ సలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో గోదాంలను పరిశీలించిన కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం మార్కెట్ యార్డులో ఈవిఎంలు నిల్వ ఉంచడానికి గోదాములను సోమవారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పరిశీలించారు. అందులో భాగంగా అక్కడ 4 గోదాంలను పరిశీలించి ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని డిఆర్‌ఓ, తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, తహశీల్దార్ ప్రేమంత్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల దాహం తీర్చడం పూర్వజన్మ సుకృతం

**– బేపారి మహమ్మద్ ఖాన్**

**రాయచోటి, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



ప్రజల దాహం తీర్చడం పూర్వజన్మ సుకృతమని అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద సోమవారం ఉదయం వైసిపి పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షులే బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సి. గంగాప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో దాతల సహాయంతో చలివేంద్రాలు ఏర్పాటు ఏప్రిల్, మే మాసాల్లో ప్రజల దాహం తీర్చడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బేపారి మహమ్మద్ ఖాన్ చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో కమిషన్ అభినందించారు. రాయచోటి పట్టణాన్ని అనేక మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తానని కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ చెన్నూరు అన్వర్‌బాషా, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణపై అవగాహన

**గాలివీడు, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెలిగల్లు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోమవారం హెల్త్ సూపర్వైజర్ కె. మహేశ్వర్‌రెడ్డి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి చెమటలు పట్టి శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గుతాయన్నారు. దీనితో మనిషికి మూర్ఛ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అత్యవసరమతే తప్ప ఎండకు బయట తిరగరాదన్నారు. వీలైనన్ని సార్లు మంచినీరు తాగాలని, బయట తిరిగే సమయంలో తలకు టోపి లేదా రుమాలు ధరించాలని సూచించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె. మహేశ్వరరెడ్డి, ఆరోగ్య

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

**రామాపురం, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులకు ఇబ్బంది గురి చేస్తున్నారని విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ ఛైర్మెన్ రమేష్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రామకృష్ణ గౌడ్‌లు అన్నారు. మండలంలోని రామాపురం సబ్ స్టేషన్ ఎదురుగా సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుంచి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి బడుగు బలహీన వర్గాల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జెన్కో సిజిఎస్ యూనిట్ విద్యుత్ ఐదు రూపాయలకే వస్తున్నది, బినామీలకు పనులు అప్పజెప్పి వేల కోట్లు దోపిడి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, భవనం వెంకట్రామిరెడ్డి, సహదేవరెడ్డి, మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, రమణయ్య, నియర్ సుభాన్, భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల నిరసన

**వీరబల్లి, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



విద్యుత్ ఛార్జీల పెంపుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోమవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఎం. భానుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వెంకటరమణనాయుడు, సీనియర్ నాయకులు వై. రెడ్డెప్పరెడ్డిలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఛార్జీలు పెంచడం వలన సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారంగ మారిందని పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు తెలియజేశారు. గత నాలుగేళ్లుగా ఏడు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలను పెంచడం వల్ల బిల్లులు రెట్టింపు అయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, ఆంజనేయులురెడ్డి, రామచంద్రయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, భాస్కర్‌రాజు, సుధాకర్ రాజు, సుబ్బరామ, రామకృష్ణ, వినయ్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– నల్ల మాస్కులు ధరించి నిరసనతో కలెక్టర్‌కు వినతి**

**రాయచోటి, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నల్ల మాస్కులు ధరించి అన్నమయ్య జిల్లా జెఏసి ఛైర్మెన్ నరసింహకుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజులకు వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డ్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్న ఎపిజెఎసి అమరావతి నాయకత్వానికి ఉద్యోగుల అందరి మద్దతు ఉంది. ఈ ఉద్యమం ఇంకా కొనసాగించడానికి కారణం, మలిదశ ఉద్యమ కార్యాచరణ కూడా ప్రకటించడానికి కారణం ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యధోరణే కారణమని, మా న్యాయమైన డిమాండ్లు సాధించుకొనేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎపిజెఏసి అమరావతి, అన్నమయ్య జిల్లా ఛైర్మెన్ పి. నరసింహకుమార్, జనరల్ సెక్రటరీ మల్లికార్జున, వైస్ ఛైర్మెన్ డిఎంబి.రెడ్డి, కోశాధికారి కిషోర్‌లు తెలిపారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న నల్లబ్యాడ్జిల నిరసన కార్యక్రమాలను ఈనెల 29 వరకు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఏసి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**– తహసీల్దార్ పీర్‌మున్నీ**

**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్ పీర్‌మున్నీ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల నుంచి వచ్చే సమస్యలను వినతుల ద్వారా వచ్చిన వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా మ్యుటేషన్, ఆన్‌లైన్, భూమి కొలతలు, ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం కొన్ని ఓబులవారిపల్లెలో గతంలో ఇచ్చిన పక్కా గృహాలకు ఎటువంటి సమస్యలు లేకుండా వారికి హద్దులు చూపించాలన్నారు. అనంతరం బాలిరెడ్డిపల్లె, వై.కోట, తదితర పంచాయతీల్లో ఉన్న ఎస్సీలకు ఆధార్ కార్డులు లేవని సీపీఐ, సీపీఎం నాయకులు ఫిర్యాదు చేయగా వెంటనే పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సదానంద్, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు హరి, పెంచలయ్య, వెంకట కృష్ణయ్య, శ్రీనివాసులు సర్వేయర్ భవానీ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్లా అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ డిఎంహెచ్ఓ, చంద్రహాస్‌రెడ్డి**

**గోపవరం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త;**



గర్భవతులు వారి ఆరోగ్యం పట్లా ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని బద్వేలు డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రహాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రాదమిక ఆరోగ్య కేద్రంలో ప్రధాన మంత్రి సురక్ష మతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనికీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 24 మంది గర్బవతులను పరీక్షించామన్నారు.అదే విదంగా తేలిక పాటి వ్యాదులను నిర్లక్షం చేయరాదన్నారు.అందుబాటులో ఉన్న వైద్యసిబ్బంది సేవలను సద్వినియోగించుకోవాలనా న్నరు.అనంతరం ఆసుపత్రి లోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు.అదే విదంగా ఏఎన్ఎంలు వారి పరిధిలో ఉన్న గర్బవతులను తప్పని సరిగ్గా పిహెచ్‌సిలో పరీక్షింపచేయాలన్నారు.అదే విదంగా మిగిలిన ఓపి,టిబి,ఐపి, మలేరియా ల్యాబ్‌లను పిరీక్షించారు.ఎండ వేడిమి నుంచి ఎవరికి వారు జాగ్రత్త వహించాలన్నారు.కార్యక్రమంలో వైద్యులు నర్మద,రత్నాలు, హెల్త్‌సూపర్‌వైజర్ శివరామిరెడ్డి,సిహెచ్ఓ గౌస్,ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వై నాట్ 175తోనే వైసిపి ఓడిపోతుంది

**– బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు**

**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 10ప్రభాతవార్త:**



జగన్ పదేపదే వైనాట్ 175 అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరానగర్‌లోని ఆయన సోమవారం స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ పదేపదే వైనాట్ 175 అనే మనస్తత్వం జగన్‌మోహన్‌రెడ్డి నియంతత్వాన్ని స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్రంలో గాని, దేశంలోగాని పరిపాలన సవ్యంగా సాగాలన్నా ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ప్రతిపక్షం బలంగా ఉండాలన్నారు. ప్రతిపక్షాన్ని గౌరవించడం కూడా సుపరిపాలన అందించడంలో భాగమే అన్నారు. ముఖ్యంగా యువత, మేధావివర్గం ఎపనిలో కూడా బిజెపినే అధికారం చేపట్టాలని, డబుల్ ఇంజన్ పాలనతో శ్రీఘ్రగతిన రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని భావిస్తూ బిజెపికి మద్దతు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి పోరుమామిళ్ళ అధ్యక్షుడు పల్లంశెట్టి పండరి, జిల్లా కార్యదర్శి రమణాచారి, మండల ప్రధాన కార్యదర్శి జయరాం, మండల కార్యదర్శి చెన్నకేశవులు, కశ్యం గురయ్య తదితరులు

## బీబిరాయ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**– అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బీబిరాయ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ, విద్యుత్ లైన్‌మెన్ మల్లికార్జున అన్నారు. బీబిరాయ్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సుభాష్ చంద్రబోస్ విద్యుత్ శాఖలో పనిచేస్తూ వారికి వచ్చిన వేతనంలో కొద్ది మేరకు కుటుంబ పోషణ నిర్వహించుకుంటూ, మరి కొద్ది మేరకు నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో ఎంతగానో కృషి చేయడం అభినందనీయం అని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ వారి సేవలను అభినందించారు. మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పాదాచారుల దాహార్తిని తీర్చుట కొరకు సోమవారం మైదుకూరు రోడ్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం సంతోషకరం అని, భవిష్యత్తులో పేద ప్రజలకు బీబిరాయ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎంతో అవసరం అన్నారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు సుభాష్ చంద్రబోస్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ, విద్యుత్ లైన్‌మెన్ మల్లికార్జునలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఎల్ఎం నాగరాజు, జేఎల్ఎం వల్లి, ఆదినారాయణ, లోకేష్, అనుమలశెట్టి సిద్దయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టించిన సీఎం జగన్

**– మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

**సంబేపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టించారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వారిపల్లి గ్రామంలో ఎర్రబెల్లి, వడ్డేపల్లి హరిజనవాడ, ఎర్రదిన్నెలబిడికి, కొత్తపల్లి, రెడ్డివారిపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి పాలనపై ప్రజలకు తెలియపరుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ రానున్న 2024 ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడును సీఎం చేయాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ప్రతి నిత్యం వస్తువుల ధరలు అమాంతం పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ టీడీపీ నాయకులు మల్లు నరసారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, మండల తెదేపా నాయకులు గోపినాథ్‌రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, భయ్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాజు యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు హరి యాదవ్, వెంకటేశ్వర నాయుడు, నాగార్జున నాయుడు, మధుసూదన్‌రెడ్డి, బాబురెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, పలువురు తెదేపా కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన

**దువ్వూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



జగనన్న మా భవిష్యత్తుకు విశేష స్పందన వస్తోందని స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం దువ్వూరులోని దర్గావీధి, మసీదు వీదుల్లో ప్రతి ఇంటికి జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పేదల సంక్షేమం కోసం 4 సంవత్సరాలలో రూ.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఏడాదికి రూ.50లక్షలు ఖర్చు చేయడం పేదలను ఆదుకోవడమే అన్నారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వెళ్లినప్పుడు ప్రజలు మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారని తెలిపారు. సంక్షేమ పతకాలు పేద ప్రజలకు అందే విషయంలో ఎటువంటి అవినీతి జరగడం లేదని పింఛను కావాలంటే వాలంటీరు ద్వారానే వస్తుందన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం జన్మబూమి కమిటీ ద్వారా పింఛన్లు పథకాలు ఇచ్చే వారని ఇప్పుడ ఆ పరిస్థితి లేదన్నారు. ఆయన కొన్ని రుణ మాఫీలు చేయకుండా వెళ్లిపోయారని ఆయన్ను నమ్మవద్దన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీల మేరకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం మసీదు వీధిలో రూ.8లక్షలతో వేసిన రోడ్డును ప్రపారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల కన్వీనర్ కిరాకి బాషా, గ్రామ సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైకాపా నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఛార్జీలు వెంటనే తగ్గించాలి

**– తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి**

**జమ్మలమడుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



ప్రభుత్వం విపరీతంగా పెంచుతున్న విద్యుత్తు ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం తెదేపా కార్యాలయం నుంచి నిరసనగా నడుచుకుంటూ మూడు రోడ్లకూడలి వరకు నాయకులు, కార్యకర్తలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు ప్రశంసనీయం

**వేంపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ సింగారెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఇమామ్‌సాబ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయనతో పాటు వేంపల్లె మాజీ సర్పంచి సింగారెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప ఎండలకు బయటకు రావద్దని, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అలాగే చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు మహమ్మద్ అహమ్మద్, బాబు, జబ్బీర్, అక్బర్, యువకులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి – ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా॥ వెంకట సుబ్బయ్య**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**





విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు, సమాజం గురించి, సమాజంలో జరిగే సంఘటనల గురించి కూడా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సీ కార్పొరేషన్ ఈడి అనుమంతు వెంకట సుబ్బయ్య, వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హసాన్ అన్నారు. సోమవారం శివా నగర్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ గొంటు విష్ణుక్రాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి అనుమంతు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన వారవుతారన్నారు. చిన్న వయసులో చదువుకున్న చదువు జీవితంలో ఎంతగానో దోహదపడుతుందన్నారు. చదువుతో పాటు సమాజ సేవలో పాల్గొనడం కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థి నిజ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నాలుగు అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అందులో ప్రతి విద్యార్థి మొదటిగా మనసును, మన మైండ్‌ను అదుపులో ఉంచుకొని చదువుపైన దృష్టి పెట్టాలన్నారు. రెండవది చదువుపైన దృష్టి పెట్టి చదవడం, సాధన చేయడం మీ వంతు అని, తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. మూడవది ప్రతి విద్యార్థి కోప తాపాలను అదుపులో పెట్టుకోవాలని, చిన్న చిన్న వాటికి అలగడం, ఏడవడం, గొడవ పడటం లాంటివి చేయరాదన్నారు. సమాజంలో జరిగే అవమానాలను, సమస్యలను, ఇబ్బందులను ఛాలెంజ్‌గా, కషిగా పాజిటివ్‌గా తీసుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. కృషి, తపన ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, మంచి లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.భాగ్యమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ఎంతో అవసరం అన్నారు. చిన్న వయసు నుండే కష్టపడి ఇష్టంతో చదివినపుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరన్నారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్తు గురించి వారు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల మూడవ వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థులు చేపట్టిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గొంటు శిరీష, షేక్ కరీన, షేక్ సజ్జు, తార, హ్యానిటి, గ్యాంగ్, మద్దూరు చంద్ర, శివ శంకర్, ఓబులేసు, బందారుపల్లె వెంగయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

**మజ్జిగ వితరణ :**

లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు గొంటు విష్ణుకాంత్ జన్మదినోత్సవం పురస్కరించుకొని సిద్దవటం రోడ్‌లోని చలివేంద్రం వద్ద వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా 300 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. మజ్జిగ వితరణ చేపట్టిన విష్ణుకాంత్‌కు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, మాలేపాటి సుధాకర్, అనుమలశెట్టి సిద్దయ్య, రాఘవేంద్రలు శాలువా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.